రోకళ్ల సత్యనారాయణను కాపాడుతున్నారా? : ఎమ్మెల్యే శ్రావణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డ్రగ్స్ కేసులో దొరికిన పులగం కొండారెడ్డిని కాపాడినట్లే ఇప్పుడు కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు రోకళ్ల సత్యనారాయణను కాపాడుతున్నారా? అని వైసిపి అధినేత వైఎస్ జగన్‌ను టిడిపి ఎమ్మెల్యే బందారు శ్రావణి ప్రశ్నించారు. ద్వారంపూడి అక్రమ బియ్యం మాఫియా

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE BENGALURU RURAL DISTRICT AT BENGALURU

O.S.No.881/2020

BETWEEN: 1. Smt. Sarojamma, W/o. Late. S.A. Raju, aged about 60 years. **2. Smt. Shalini**, D/o. Late. S.A. Raju, W/o. Anand R, aged about 34 years. Both are R/at Sadaramangala Village, K.R. Pura Hobli, Bengaluru East Taluk, Bengaluru-560067...**PLAINTIFFS**

AND: Sri. S.A. Ravi and others ...DEFENDANTS

DEFENDANTS NO. 3 AND 4

3. Smt. Vijayalakshmi, W/o. Krishna Reddy, aged about 60 years, R/at. Bommaluru Village, Gudivada Mandalam West Godavari, Andrapradesh. **4. Sri. N.S. Nandeesh**, S/o. N. C. Srinivasa Reddy, aged about 62 years, R/at.Doddanekkundi Village, K.R. Puram Hobli, Bengaluru East Taluk, Bengaluru.

PUBLIC NOTICE

WHEREAS, the above plaintiffs have filed the above suit for partition, separate possession and other consequential relief as against the defendants. Therein in respect of below mentioned schedule property. In this case, the defendants No.3 and 4 named above are hereby summoned to appear before the Hon'ble II Addl. Senior Civil Judge Bengaluru Rural District at Bengaluru either personally or through a pleader duly instructed with objections, if any, on **30/11/2026** failing which, the above case will be heard and decided ex-parte.

SCHEDULE

All that piece and parcel of land bearing Sy.No.47 measuring 2 acres situated at Kodigehalli Village, Krishnarajpuram Hobli, Bengaluru East Taluk bounded on : **East by** : H.T. Narayana Reddy's Land, **West by** : Benniganahalli Narayana Reddy's Land, **North by** : H.T. Narayana Reddy's Land, **South by** : Government Tank.

Given under my hand seal of this court on 12/10/2026.

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge, Bengaluru Rural Dist. Bengaluru.

M. PRABHAKAR & RAGHAVENDRA.R,
Advocates
No.SF-42, 2nd Floor, HHS & HMS Complex, Cubbonpet Main Road, Bengaluru-560 002.

659 జెడ్‌పిటిసి స్థానాల్లో పోలింగ్

- 9,829 ఎంపిటిసిలకు కూడా • నోటిఫికేషన్ విడుదల
- ఓటుహక్కు వినియోగించుకోనున్న 2.81 కోట్ల మంది ఓటర్లు
- 35,333 పోలింగ్ కేంద్రాలు • రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. సోమవారం ఉదయం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్‌పిటిసి, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంగా పునేఠా మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 663 జెడ్‌పిటిసి స్థానాలు ఉన్నాయని, వాటిలో నాలుగు స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని చెప్పారు. అలాగే 29 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 659 మండల కేంద్రాలు, 28 జిల్లా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, 1,374 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. పోలింగ్ విధుల కోసం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ సిబ్బంది సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

అంకెల్లో జెడ్‌పి ఎన్నికలు	
మొత్తం ఓటర్లు	2,81,34,518
పురుషులు	1,38,53,807
మహిళలు	1,42,79,285
మొత్తం పోలింగ్ కేంద్రాలు	35,333
సున్నితమైనవి	9,186
అత్యంత సున్నితమైనవి	16,181

ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ వివరించారు. రాష్ట్రంలో మొత్తం 663 రెవెన్యూ మండలాలు ఉండగా, అమరావతి ప్రాంతంలోని నాలుగు మండలాలను మినహాయించి మిగిలిన 659 మండలాల్లో ఎన్నికల ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. మచిలీపట్నం, ఆదోని మండలాల విభజనతోపాటు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కావడంతో ఎన్నికలకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఎ మల్లికార్జున, జెజి బి రాజకుమారి పాల్గొన్నారు.

ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు ఇలా..
కార్యక్రమం తేదీ
నామినేషన్ల ప్రారంభం 21.10.2026
నామినేషన్ స్వీకరణకు ఆఖరి రోజు 23.10.2026
నామినేషన్ల పరిశీలన 24.10.2026
తిరస్కరించబడిన నామినేషన్లపై అప్పీలు 25.10.2026
అప్పిలేట్ అధికారిచే అప్పీళ్ల పరిష్కారం 26.10.2026
నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు 27.10.2026
పోలింగ్ తేదీ 03.11.2026
రీ పోల్ ఏదైనా ఉంటే 04.11.2026
ఓట్ల లెక్కింపు 05.11.2026

జిల్లా	జెడ్‌పిటిసి	ఎంపిటిసి
అనకాపల్లి	24	427
అనంతపురం	31	450
అన్నమయ్య	25	321
అల్లూరి	11	172
బాపట్ల	20	300
చిత్తూరు	27	370
కోనసీమ	19	379
తూర్పుగోదావరి	21	412
ఏలూరు	27	454
గుంటూరు	13	200
కాకినాడ	20	401
కృష్ణా	26	352
కర్నూలు	26	432
మార్కాపురం	21	274
నంద్యాల	28	377
ఎన్టీఆర్	16	280
పల్నాడు	28	419
పోలవరం	12	101
పార్వతీపురం	15	226
ప్రకాశం	27	373
నెల్లూరు	35	440
శ్రీ సత్యసాయి	32	397
శ్రీకాకుళం	30	542
తిరుపతి	35	444
విశాఖపట్నం	4	53
విజయనగరం	27	449
ప. గోదావరి	20	371
వైఎస్ఆర్ కడప	39	413
మొత్తం	659	9829

అధికార బలంతో ఏకగ్రీవాలకు యత్నం

- చిన్న సాకులతో నామినేషన్ల తిరస్కరణ
- అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

ప్రజాశక్తి - యంత్రాంగం

అధికార పార్టీ నేతల ప్రోద్బలంతో అధికారులు పలువురి నామినేషన్లను తిరస్కరించారు. చిన్న చిన్న కారణాలను సాకుగా చూపి నామినేషన్లను పక్కన పెట్టడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రికి రాత్రే కొత్త నిబంధనలను తెరపైకి తెచ్చి తమను అనర్హులుగా ప్రకటిస్తున్నారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ స్థానాలను ఎలాగైనా ఏకగ్రీవం చేసుకునేందుకు అధికార పక్ష నేతలు సామ, దాన, భేద, దండోపాయాలను ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతిలో సిపిఎం తరపున 58వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రాధమ్మ నామినేషన్ ను అధికారులు తిరస్కరించారు. రాధమ్మ నామినేషన్ ఎన్నికల అధికారి తిరస్కరిస్తున్నట్లు ప్రకటించడంతో ఎందుకు తిరస్కరించారని కారణాలు చెప్పాలని సిపిఎం నాయకులు కోరడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి 57వ డివిజన్‌లో ఉంటున్న రాధమ్మ 58వ డివిజన్‌లో పోటీ చేయడానికి లేదంటూ సాకు చూపించి నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో ఆమె ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. 48, 49 వార్డులకు సిపిఎం అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ జాబితాలో సంఖ్యాపరంగా జీరో చూపించారు.

మడకశిరలో జనసేనకు షాక్

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో జనసేనకు గట్టి షాక్ తగిలింది. కూటమి తరుపున జనసేన అభ్యర్థిగా చైర్మన్ పదవికి ఎస్‌సి.శ్రీనివాసులు నామినేషన్ వేశారు. ఆయనతోపాటు సంజీవరత్న, టి.రామకృష్ణ డమ్మీలుగా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఈ ముగ్గురు నామినేషన్లు స్క్రూటినీలో తిరస్కరణకు గురయ్యాయి. పత్రాల్లో అన్నింటిని పూరించకపోవడంతో తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

తాడిపత్రిలో 26 వార్డులకు సింగిల్ నామినేషన్లు

అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 48 వార్డులకుగాను స్క్రూటినీ తరువాత 26 వార్డులకు సింగిల్ నామినేషన్‌లు దాఖలైనట్లు సమాచారం. గుత్తిలో చైర్మన్ పదవికి ఎనిమిది నామినేషన్లు దాఖలవ్వగా వైసిపి, బిఎస్‌పితో ఇతర అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణకు గురయ్యాయి. టిడిపి అభ్యర్థిని ఒక్కటే ఆమోదం పొందడంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమయ్యే అవకాశం ఉంది.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT RAJAHMUNDRY

O.S No.633 OF 2026

Between:
Bank of Baroda, Rajahmundry Branch ...**Plaintiff**
And
M/s Bhagyashree Silver Mart and another ...**Defendants**
To
1) M/s Bhagyashree Silver Mart, Rep. by its Proprietor Mr.Sharwan Kumar, Situated at: D.No 9-20-60, Twills Showroom Back Side, Main Road, Rajahmundry - 533101.
2) Mr.Sharwan Kumar, S/o Sri Ranchhoda Ram, Aged about 29 years, Occ: Business, R/o D.No 9-20-60, Twills Showroom Back Side, 1st Floor, Main Road, Rajahmundry - 533101. .....**Defendants**

పై నంబరు దావాలో 1వ మరియు 2 ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్ని సార్లు దావాపత్రములు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు కావున శ్రీ కోర్టువారు మీ పోజు నిమిత్తం 05-11-2026 తేదీన వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10.30 నిమిషాలకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ వాదనలు వినిపించవలసిందిగా తెలియజేయడమైనది. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

///BY ORDER OF THE COURT//

Sri PADALA VENKATA REDDY, U.NARENDRA & V.M.N.S.PRASAD
Advocates (Cell No. 9885891919)
D.No.3-18-19/26, Flat No. C2, 3rd floor, Sai Towers , A.V. Apparao Road, Valaki Nagar, Cyclone colony, Rajahmundry, Andhra Pradesh - 533103.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
CIN: L65110TN2014PLC097792 ... ఫోన్: +91 44 4564 4000 ; ఫ్యాక్స్: +91 44 4564 4022

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటీకరణ, పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ప్రయోజనాల అమలు చట్టం (SARFAESI Act), 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసు

క్రమ సంఖ్య	రుణ ఖాతా సంఖ్య	రుణ రకం	సెక్షన్ 13 (2) నోటీసు తేదీ	సెక్షన్ 13 (2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	110865050	ఆస్తిపై రుణం	23-సెప్టెంబర్-2026	రూ. 60,16,145.53/-

తేదీ: 20.10.2026
స్థలం: ఆంధ్రప్రదేశ్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
nido
సర్ఫేసి చట్టం, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనత నోటీసు
LAN.NO.: LELRSTH0000042445
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేదీ : 20.10.2026

equitas
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించిన విక్రయ నోటీసు
SEKKNAD0442903
తేదీ : 20.10.2026

ICICI Bank
స్వాధీనత నోటీసు
534201/070405002952
June 19, 2026 Rs. 53,09,811.13/-
తేదీ : 20 అక్టోబర్, 2026

ఈసారైనా రక్తపాతం ఆగేనా?

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి



సంప్రదాయం ముసుగులో పాత కక్షలతో కర్రల దెబ్బలకు తలలు పగిలి ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోవడం కర్నూలు జిల్లా హోళగుంద మండలంలోని కర్రల సమరం (బన్ని ఉత్సవం)లో పరిపాటిగా మారింది. పోలీసులు ఎన్ని భద్రతా చర్యలు చేపట్టినా చివరికి రింగు కర్రలు ఉత్సవంలో కరాళ నృత్యం చేస్తున్నాయి. దసరా సందర్భంగా బన్నీ ఉత్సవంలో కర్రల సమరం నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది బుధవారం రాత్రి ఈ సమరం జరగనుంది. ఈ నేపథ్యంలో పోలీసులు ఇప్పటికే 190 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. 40 కార్డన్ సెర్చ్ ఆపరేషన్లలో 300 కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఐదు చెక్‌పోస్టులు, పది పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు. 110 నైట్ విజన్ సిసి కెమెరాలు, 700 ఎల్ఇడి లైట్లు, పది డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా చేపట్టారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా అడిషనల్ ఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో సహా మొత్తం వెయ్యి మందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2023లో కర్రల సమరంలో ముగ్గురు మృతి చెందారు. వంద మందికిపైగా గాయాలయ్యాయి. 2024లో తొక్కిసలాటలో 70 మంది గాయపడ్డారు. 2025లో ఇద్దరు చనిపోయారు. సుమారు వంద మందికి గాయాలయ్యాయి. గతంలోనూ పోలీసులు గట్టి చర్యలు చేపట్టినా తలలు పగలడం మాత్రం ఆగలేదు. గత అనుభవాల దృష్ట్యా ఈసారైనా రక్తపాతం ఆగుతుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కర్రల సమరం జరుగుతుందిలా..

దసరా నేపథ్యంలో ఈ ఏడాది ఈ నెల 21న రాత్రి మాళ మల్లేశ్వరస్వామి, మాళమ్మ ఉత్సవ విగ్రహాలకు కల్యాణం నిర్వహించనున్నారు. అనంతరం కొండపై నుంచి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కిందకు తీసుకొస్తారు. ఈ సమయంలో నెరణికి, నెరణికి తండా, కొత్తపేట తదితర గ్రామాల భక్తులు ఒక గ్రూపుగా, ఆలూరు, ఎల్లార్తి, సులువాయి, నిట్రవట్టి, అరికెర తదితర గ్రామాల భక్తులు మరో గ్రూపుగా ఏర్పడి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మార్గంలో కర్రలతో తలపడుతుంటారు. విగ్రహాలను తమ గ్రామాల వైపు తీసుకెళ్లడం లేదా ఊరేగింపును కొంతసేపు అడ్డుకోవడం శుభసూచకమనే నమ్మకంతో ఈ పోటీ జరుగుతుంది. పొడవాటి కర్రలకు ఇనుప రింగులు అమర్చి, దివ్వెల మోతలు, నినాదాల సమరంలో పాల్గొంటుంటారు.

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. ఈ ఉత్సవం సంప్రదాయబద్ధమైన వేడుక.

GRIHUM
గ్రిహామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్ట్ ఆఫీస్: 6వ ఫ్లోర్, బి బిల్డింగ్, గంగా ట్రూనో, లోహెగావ్, పూణే, మహారాష్ట్ర - 411014.
అపెండిక్స్ IV (రూల్ 8(1) చూడండి) - స్వాధీనత నోటీసు
17/10/2026 10/08/2026
HM0000H1910000 రూ. 4,20,076/-

GRIHUM
గ్రిహామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, బి-బిల్డింగ్, గంగా ట్రూనో, లోహెగావ్, పూణే, మహారాష్ట్ర-411014.
సర్ఫేసి చట్టం 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

క్ర. సం.	రుణగ్రహీత పేరు	నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు మొత్తం
1	లోన్ మొత్తం: రూ.14,00,000/- Loan No: HF0385H19100106	10/10/2026	రూ. 10,87,128/-
2	లోన్ మొత్తం: రూ.12,00,000/- Loan No: LAP06682 0000005065147	10/10/2026	రూ. 12,68,578/-
3	లోన్ మొత్తం: రూ.19,60,000/- Loan No: HM0385H19100001	10/10/2026	రూ. 18,29,007/-

స్థలం: రాజమండ్రి, తేదీ: 20-10-2026